పిల్లల కొరకు బైబిలు

బప ఌమతులు



# దేవాలయపు అధికారి యేసును దర్శించుట

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Byron Unger; Lazarus

ద త్తత చేస ుకు న్న వారు: M. Maillot; Sarah S. Alastair Paterson

అనువాద ము చేసినవారు: Paul Prabhakar P.

స మర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2020 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

ఒకరోజు యేసు దేవాలయములో ఎడ్లను పావురములను అమ్ముివారిని, రూకలు మార్చువారిని చూచాడు. వారు దేవుని మందిరమును అపవిత్రపరుస్తున్నారు.



యేసు త్రాళ్ళతో కొరడాలను చేసి అమ్మువారిని దేవాలయములోనుండి తోలివేసి, అమ్మువారితో-వీటిని ఇక్కడనుండి తీసుకొనిపొండి; నాతండ్రి ఇంటిని వ్యాపారపుటిల్లుగా చేయకుడి అని వారితో అన్నాడు. యేసు తన తండ్రి ఇంటిని ఎంతో ప్రేమించాడు.





నీవు ఏ అధికారంతో ఈ
కార్యమును చేస్తున్నావో
దానికి ఒక సూచకక్రియను
చూపించమని యూదులు
యేసు శోధించారు.
అందుకు యేసు వారితో
ఈ దేవాలయమును
పడగొట్టండి, మూడు
దినములలో దానిని నేను
లేపుతాను అని అన్నాడు.



ఇది అసాధ్యం, నీవు
మూడు దినములలో
ఎలా లేపుతావు, ఈ
దేవాలయమును
నలువది
సంవత్సరములు
కట్టారు అని వారు
యేసుతో అన్నారు.

కాని యేసు తన శరీరమను
దేవాలయమును గురించి
మాట్లాడాడు, యేసు సిలువ
వేయబడి చనిపోయినప్పటికి,
మూడవ దినమున తండ్రి
ఆయనను మరణము
నుండి లేపుతాడు.





యూదుల అధికారియైన
నీకొదేము అను ఒక
మనుష్యుడు యేసు
వద్దకు దేవుని గురించి
తెలుసుకొనుటకు
రాత్రిసమయంలో
వచ్చాడు. యేసు దేవుని
చేత పంపబడినవాడని
నీకొదేము గ్రహించాడు.



ఒకడు క్రొత్తగా
జన్మించితేగాని దేవుని
రాజ్యములో ప్రవేశించలేడని
యేసు నీకొదేముతో
అన్నాడు. నీకొదేము
ఈవిషయాన్ని అర్థం
చేసుకోలేక ముసలి వాడైన
మనుష్యుడు ఏలాగు
మరలా జన్మించగలడు?
అని యేసును ప్రశ్నించాడు.



ఆత్మ మూలముగా
జన్మించినది
ఆత్మయైయున్నదని
యేసు నీకొదేముకు
బోధించాడు. దేవుని ఆత్మ
గాలిని వలె యున్నది.
నీవు దాని శబ్దమును
మాత్రమే వినగలవు గాని
అది ఎక్కడనుండి
వచ్చునో ఎక్కడికిపోవునో
నీకు తెలియదు.



అరణ్యములో ఇశ్రాయేలీయులు మోషేపై సణుగుతూ, మాకు ఆహారం లేదు, నీళ్ళులేవు, రుచిలేని ఈ అన్నము మాకు అసహ్యమైనదని వారు మాట్లాడిన సంగతిని యేసు నీకొదేముకు చెప్పాడు.

వారు పాపము చేసి దేవునికి కోపము
పుట్టించారు. దేవుడు వారి మధ్యకు
విషసర్పములను పంపించాడు. అవి
కరచుట చేత అనేకులు మరణించారు.



“మేము దేవునికి వ్యతిరేఖముగా
పాపము చేశాము” మా విషయమై
దేవుని వేడుకొమ్మని వారు మోషేను
బ్రతిమాలారు. మోషే ప్రజలకొరకు
దేవునికి ప్రార్ధన చేశాడు. అయినను
దేవుడు ఆ సర్పములను వారి
మధ్యనుండి తొలగించలేదు.




అందుకు దేవుడు మోషేతో–నీవు తాపకరమైన
సర్పము వంటి ప్రతిమను చేయించి స్తంభము
మీద పెట్టు; అప్పుడు కరవబడిన ప్రతివాడు
దానివైపుచూచి బ్రతుకుతాడు అని సెలవిచ్చాడు.
మోషే ఒక ఇత్తడి సర్పమును చేయించి
స్తంభము మీద పెట్టాడు. సర్పపుకాటు తినిన
ప్రతిఒక్కరూ దానిని చూచి బ్రతికారు.


యేసు నీకొదేముతో-అరణ్యములో
మోషే సర్పమును ఏలాగు ఎత్తెనో,
ఆలాగే మనుష్యకుమారుడు
ఎత్తబడవలెను అని
అన్నాడు.


యేసు పాపులకొరకు
తాను పొందబోవు సిలువ
మరణమును గూర్చి
నీకొదేముతో
మాట్లాడాడు.


“దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను.
కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా
పుట్టిన వానియందు విశ్వాసముంచు
ప్రతివాడును నశింపక నిత్యజీవము
పొందునట్లు ఆయనను మనకు
అనుగ్రహించెను” అని యేసు
వారితో చెప్పాడు.



దీనర్థం యేసును విశ్వసించిన
ప్రతిఒక్కరూ దేవుని
కుటుంబంలో నూతనంగా
జన్మించినవాళ్ళే.

ఆ రోజు రాత్రి నీకొదేము క్రీస్తు శిష్యుడు అయిఉండక పోవచ్చు. కాని కొన్ని సంవత్సరములు గడిచిన తరువాత ఈ నీకొదేము యేసును ప్రేమించి ఆయనను వెంబడించి ఆయన సిలువ వేయబడినపుడు ఆయన దేహమును తన సొంత స్థలములో పాతిపెట్టిన ఒక గొప్పవానిగా మనం చూస్తాం.



తరువాత యేసు మరియు ఆయన శిష్యులు సమరయకు బయలుదేరారు. యూదులు కాని అన్యులు కూడా దేవుని రాజ్యమును గురించి వినాలి మరియు వారందరికి కూడ దేవుని కుమారుడైన క్రీస్తును విశ్వసించుటకు అవకాశం ఇవ్వబడాలి.



దేవాలయపు అధికారి యేసును దర్శించుట

ఈ కథను మనము బైబిలులో

యోహాను 2-3, సంఖ్యాకాండము 21 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము.

ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.